ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd: H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి : 13 సంచిక 297 * సికిందరాబాద్ 21—8—1973 మంగళవారం * 4 పేజీలు : 14 పైసలు

వివాహాలు, పండుగలకు
అందమైన అరిస్టోక్రాటిక్
చీరెలు
గద్వాల,
ధర్మవరం,
ప్యూర్ సిల్క్
కంజీవరం
చేనేత చీరెలకు
విస్పీయండి:
సంస్థాన్ గద్వాల్ హ్యాండ్లూమ్ సెంటర్
అబిడ్ సర్కిల్, హైదరాబాద్ ఫోన్: 43918

శ్రీ వెంకటేశ్వర జువెలర్స్
వై. వి. వెంకటేశ్వర్లు అండ్ సన్సు
స్టాకిస్టు
అద్భుత కాంతితో ప్రకాశించు
1. అమెరికన్ ఆర్టు డైమండ్సు
2. స్విస్ కల్చర్ వజ్రములు
ఫోను 77487
జనరల్ బజార్ సికింద్రాబాద్.
గుప్త బిల్డింగ్ ప్రక్కనున్న సిద్దబాబ్ బజార్
హైదరాబాద్.

112919

పరిష్కారానికి ప్రాతిపదిక కోసం భారత, పాక్ ప్రతినిధుల అన్వేషణ

స్వరణ్‌సింగ్ ధార్‌లతో అజీజ్ అహమద్ చర్చలు: నేడు ప్రధానితో సమావేశం జరపనున్నట్టు ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 20 (యు.ఎన్.ఐ పి టి ఐ)

భారత-పాకిస్తాన్ ప్రతినిధివర్గాల చర్చలలో నేటివరకు యుద్ధానంతర సమస్యల పరిష్కారానికి ప్రాతిపదిక ఏదీ రూపొందలేదు

చర్చలు నిర్ణయాత్మక దశకు చేరుకున్నాయి ఉభయ ప్రతినిధి వర్గాల మధ్య బహుశా రేపు చర్చలు పూర్తి కావచ్చు

కాస్త నెమ్మదిగానైనా ఏదో ఒక నిర్ణయానికి చేరుకొంటున్నామని రేపు మరో సారి సమావేశం జరుగుతుందని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హక్సార్ అన్నారు

పాక్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీఅజీజ్ అహమ్మద్ రేపు సాయంత్రం 6-15 గంటలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని సందర్శిస్తారు

చర్చలలో ఎంతవరకు ప్రగతి సాధించినది శ్రీ హక్సార్‌గానీ, శ్రీ అజీజ్ అహమద్‌గానీ తెలుపలేదు శ్రీ హక్సార్ మాత్రం రేపు మళ్ళీ సమావేశం జరుగుతుందంటే అది పగతిపాదా అని ఎవరో ప్రశ్నించారు

శ్రీ అజీజ్ అహమద్ ఇరువురు మధ్యన్నాన పానింగ్ మంత్రి శ్రీ డి పి. ధార్, విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో చాలా ప్రయోజనకరమైన చర్చలు జరిపిన తర్వాత ఉభయ ప్రతినిధివర్గాలు సమావేశమైనాయి.

శ్రీ స్వరణ్‌సింగ్ శ్రీ అజీజ్ అహమద్ మధ్య జరిగిన చర్చలగురించి ఏమీ తెలియలేదుగాని శ్రీ ధార్ మాత్రం తాను శ్రీ అజీజ్ అహమద్ ఉభయ ప్రతినిధి వర్గాల మధ్య చర్చలలో ఉన్న అంశాలపై ఒకరి దృక్పథాన్ని ఒకరం అర్థంచేసుకోవడానికి ప్రయత్నించాం అని అన్నారు

195 యుద్ధ ఖైదీలపై బంగ్లాదేశ్ విచారణ జరుపడంసమస్య ఒకటి, బంగ్లాదేశ్‌లో గల పాకిస్తాని జాతీయులలో ఎంత మందిని పాకిస్తాన్ రప్పించుకోవడానికి అంగీకరిస్తుందనే సమస్య రెండవది

శనివారంనాడు లేవదీసిన అంశాలపై ఉభయ పక్షాలు ఒకరి దృక్పథాన్ని ఒకరు అర్థం చేసుకున్నారు నిన్నటి విరామం రోజున తమ తమ ప్రభుత్వాలతో సహా బంగ్లాదేశ్ అధి పాయాన్నికూడా కనుక్కోవడానికి వినియోగించుకున్నారు

యుద్ధఖైదీల విచారణ సమస్యను పక్కనానికి ప్రక్కకు పెట్టాలని ఉభయపక్షాలూ కుదుర్చుకునే ఒప్పందంలో ఈ అంశాన్ని పొందుపరచాలని పాకిస్తాన్ పట్టుపడుతున్నట్టు తెలుస్తున్నది.

బంగ్లాదేశ్ వర్గాల పాకిస్తానీలను బంగ్లాదేశ్ నుండి రప్పించుకోవడానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉంది అయితే జాతీయత నిర్ణయించుకొనే స్వేచ్ఛ ఉభయ దేశాల మధ్య ఒప్పందం ద్వారా మాత్రమే ఇవ్వడానికి అవకాశం ఉందన్న అభి పాయంపై పాకిస్తాన్ పట్టుదల చూపుతున్నది

పాకిస్తాన్ వాదానికి శ్రీ హక్సార్ ఏమని సమాధానం చెప్పారో తెలియరం లేదు

వనస్పతి నిల్వల స్వాధీనానికై కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

వనస్పతి కంట్రోలుధరకు అరికరికీ సమానంగా పంపిణీకావడానికై ఉత్పత్తి సంస్థలలో నిల్వఉన్న వనస్పతి నంతటినీ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్రప్రభుత్వాలను కోరినట్టు కేంద్ర వ్యవసాయాశాఖ సహాయమంత్రి శ్రీ షేర్‌సింగ్ నేడు లోక్ సభలో చెప్పారు

ప్రస్తుతంవున్న కంట్రోలుధరకు వ్యతిరేకంగా ఎక్కువధరకు వనస్పతి విక్రయం జరుగుతున్నట్టు ప్రభుత్వదృష్టికి వచ్చినదని పేర్కొంటూ దీని విషయంలో తక్షణ చర్యలు గైకొనడానికి రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించినట్టు ఆయన తెలియజేశారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

న్యూఢిల్లీ ఆగస్టు 20 (పి టి ఐ)

నవంబర్ 14 నుండి ఆరు నెలలపాటు మణిపూర్‌లో రాష్ట్రపతిపాలనను పొడిగించే బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించినది.

నేడు పార్లమెంటులో మణిపూర్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, వ్యవహారాలు చర్చకువచ్చినప్పుడు ఆ రాష్ట్రాలలో త్వరలో ఎన్నికలు జరపాలని ప్రతిపక్షాలు కోరాయి

మణిపూర్, ఒరిస్సాలలో వచ్చే సంవత్సరారంభంలో ఎన్నికలు జరపగలమని శ్రీ కె సి పంత్ ఆశాభావం వ్యక్తపరచారు.

వాడకం తగ్గించడమే పెట్రోల్ ధర హెచ్చింపు ఆంతర్యమని వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 20 (యు. ఎన్. ఐ)

దిగుమతిచేసుకుంటున్న క్రూడ్ ఆయిల్ ధర పెరిగినందువల్ల చమురు శుద్ధి కర్మాగారాలకు వస్తున్న నష్టాన్ని భర్తీచేయడానికై పెట్రోలు వాడకం, గృహ మనరూపంలోని ఇతర పెట్రోలియం పదార్థాల ధరలను పెంచాలని నిర్ణయించినట్టు ప్రభుత్వం నేడు ప్రకటించినది.

ఈ పెట్రోలియం ధరల పెరుగుదల ఏ తేదీనుండి అమలులోకి వస్తుందో పేర్కొంటూ ఒకవారంరోజులలోనే అధికార ప్రకటన జారీ చేస్తారు

పెట్రోలియం పదార్థాల నేడుజారీ చేసిన ప్రకటన ప్రకారం పెట్రోల్ ధర లీటర్‌కు పదిపైసలు పెరుగుతుంది గృహ ధర అన్న 400 రూపాయలు, వాహన 60 రూపాయలు, మన రూపంలోని ఇతర పెట్రోలియం వస్తువుల ధరలు 50 రూపాయలు పెరుగుతాయి

పెట్రోలు వాడకం తగ్గించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ధరలు పెంచడానికి అంగీకరించినదని అధికార ప్రతినిధి తెలిపారు వాడకం తగడంవల్ల వాహన దిగుమతిభారం తగ్గి డబ్బు మిగులు, ఇతర లూబ్రికెంట్ల వాడకంకూడా దేశంలో అధికంగానే ఉన్నదని ఆయన వివరించారు

సామాన్య పజలకు ఇబ్బంది కలిగించకూడదనే ఉద్దేశంతో కిరసనాయిలు, వంటగ్యాస్, డీజిల్ ఆయిల్ ధరలు పెంచకుండా ప్రభుత్వం నిర్ణయించ గైకొన్నదని ఆయన అన్నారు.

మిగులు ప్రాంతాలనుండి కొరత ఉన్నచోట్లకు ధాన్యాల సరఫరా

వాణిజ్య పరిశ్రమలమండలి సూచన

హైదరాబాద్, ఆగస్టు 20 [పి టి ఐ]

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలి ప్రతినిధివర్గం నేడు గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌ని కలుసుకొని ఒక విజ్ఞప్తి చేస్తూ ఆహారధాన్యాలు పుష్కలంగా ఉన్న ప్రాంతాలనుండి కొరత ఏర్పడిన ప్రాంతాలకు వాటి రవాణా అవకాశాలను మెరుగుపరచాలనీ చౌక దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువుల సక్రమంగా సరఫరా అయేట్టు చూడాలనీ కోరింది

ఈ యేడు పంటలు బాగా పండే సూచనలున్నందున ధాన్యాల ధరలు తప్పక తగ్గిపోయే పిలువున్నదని ప్రాతినిధ్య వర్గం గవర్నర్‌కు తెలియజేసింది.

ఈనెల 24వ తేదీ జరపాలని ప్రతిపక్షాలు విజ్ఞప్తిచేసిన కవర్యాన్ని గురించి ప్రస్తావిస్తూ దీనివల్ల పత్రికలు ఆందోళన చెందుతున్నారని, ధాన్యాల సరఫరాకు ఇబ్బందులు ఆటంకం కలిగే ప్రమాదంఉన్నదనీ ప్రాతినిధ్యవర్గం సూచించింది.

పాక్-పాలన వ్యవస్థ క్షోభన

న్యూఢిల్లీ ఆగస్టు 20 [యు ఎన్ ఐ పి టి ఐ]

ప్రజా ప్రభుత్వం అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వాధికారుల వ్యవస్థలో మార్పులుచేసి పాలనా యంత్రాంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టదలచుకున్నట్లు పాకిస్తాన్ ప్రధాని జుల్ ఎ భుటో నేడు ప్రకటించారు పలువురు పాక్ ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆయన విన్న బ్రర్తన్ చేశారు.

వివిధ స్థాయిలలోని ప్రభుత్వోద్యోగులనూ ఒక సమైక్య వ్యవస్థ క్రిందికి తెచ్చి ప్రభుత్వోద్యోగులలో చెరో అందరికీ సమానమైన అవకాశాలు ఏర్పరచేట్టు చేయదలచినట్టు భుటో నేడు పాక్ రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు

లావోస్‌లో తిరుగుబాటు అణచివేత

వియంతియాన్, ఆగస్టు 20 (రాయిటర్)

లావోస్‌లో మితవాద సైనిక ముఠా లేవదీసిన తిరుగుబాటును అణచివేశామని ప్రధాని సౌవన్నపౌమా ప్రకటించారు

సైనిక రేడియోద్వారా ప్రసంగిస్తూ సౌవన్నపౌమా తిరుగుబాటుతో సంబంధం కలవారిని అరెస్టు చేశారని చెప్పారు

వైమానిక దళం మాజీ ప్రధానాధికారి ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించారు జనరల్ థావోమా అనే ఆ వ్యక్తి పయాణిస్తున్న విమానం పడిపోగా మరణించినట్టు తెలుస్తున్నది

పరీక్షల పద్ధతిలో మార్పులకు అధ్యయన బృందం సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 20 (పి టి ఐ)

పరీక్షల పద్ధతిలో సంస్కరణలకు ప్రాతిపదికగా ఉపకరించగల కొన్ని స్థూలమైన సూత్రాలను విద్యామంత్రిత్వశాఖ నియమించిన అధ్యయనబృందం రూపొందించిందని విద్యామంత్రి ప్రొఫెసర్ నూరల్‌హసన్ నేడు లోక్ సభలో చెప్పారు

ప్రాథమిక స్థాయి, సెకండరీ స్థాయి యూనివర్సిటీస్థాయి ఈమూడు స్థాయిలలో పరీక్షల పద్ధతులలో ముఖ్యమైన మార్పులకు ఈ బృందం సూచించినదని ఆయన చెప్పారు

ఆహారధాన్యాలు దాచే విద్రోహుల పేర్లు వెల్లడికై అభ్యర్థన

హైదరాబాద్ ఆగస్టు 20

పోలీసులు అరెస్టుచేసిన ఆహారధాన్యాన్ని దాచిఉంచినట్టి విద్రోహుల పేర్లను వారికి విధించిన శిక్ష వివరాలను ఉపహారంగ పరచాలని వినియోగదారుల రక్షణ సంఘం కోరినది

నిక్సన్ హత్యకు కుట్ర జరిగినట్టు పోలీసు శాఖ వెల్లడి

వాషింగ్టన్, ఆగస్టు 20 (ఎ ఎఫ్ ఐ)

అమెరికా అధ్యక్షుడు న్యూ ఆర్లియన్స్ మీదుగా వెళ్లినప్పుడు ఆయననుహత్యచేయ దానికి కుట్ర జరిగినట్టు అమెరికా రహస్య పోలీసు శాఖ తనిపెట్టినది

శాన్ క్లెమెంటే విశ్రాంతిముందు నిక్సన్ న్యూ ఆర్లియన్స్‌లో ఒక సభలో ప్రసంగించవలసిన కార్యక్రమం ఉండేది మోటారు కారులో ఆ సభకు వెళ్లవద్దని అధ్యక్షుడికి తాను సలహా ఇచ్చినట్టు రహస్య పోలీసు శాఖ అధిపతి లీన్ కార్నర్ చెప్పారు ఈ కుట్రకు సంబంధించి ఇంతవరకు ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

ఇండియా-ఇరాక్ చర్చలు ప్రారంభం

బాగ్దాద్, ఆగస్టు 20 (రాయిటర్)

తమురు పరస్పర ఆర్థిక, సాంకేతిక రంగాలలో సహకారంపై ఇరాక్ భారతదేశాల మధ్య విన్న ఇక్కడ చర్చలు ప్రారంభమైనాయి

ఇరాక్‌మంత్రి డాక్టర్ హమాదీ, భారత పెట్రోలియంశాఖామంత్రి శ్రీ బాబువా ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహిస్తున్నారు

రైల్వేసిబ్బంది బోనస్ సమస్య పైఎట్టినిర్ణయం తీసుకోన లేదు

రాజ్యసభలో మంత్రి మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 20 [పి.టి.ఐ]

రైల్వే ఉద్యోగులకు బోనస్ చెలించే విషయమై ప్రభుత్వం ఇంకాఎట్టి నిర్ణయాన్ని తీసుకొనలేదని నేడు రాజ్యసభలో రైల్వే మంత్రి ఎల్ ఎన్ మిశ్రా తెలిపారు

కృష్ణకాంత్ తదితరులు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ రైల్వే మంత్రి వస్తుతం రైల్వేలు తీవ్ర ఆర్థికక్లిష్టతలను ఎదుర్కొంటున్నాయని పేర్కొంటూ పార్లమెంట్ సిపారసులను అమలు పరచడంవల్ల వేతనాల బిల్లు అధికంగా పెరుగగలదని, ఇటీవలి లోకోసమ్మె వల్ల రైల్వేలకు 12 కోట్ల రూపాయల నష్టం వచ్చినదని తెలిపారు విద్యుచ్ఛక్తి కోత రైల్వేల ట్రాఫిక్ తగ్గిపోవడం మొదలగు కారణాలవల్ల రైల్వేల ఆదాయం వర్తమాన సంవత్సరంలో బడ్జెట్ అంచనాలకన్నా 22 కోట్లు తగ్గిపోయినదని అందువల్ల ఈ స్థితిలో బోనస్ చెల్లింపు విషయమై తాము ఏమీ చెప్పలేమని మిశ్రా పేర్కొన్నారు

రైల్వే సిబ్బంది సమ్మె చేసి రైల్వేరవాణా వ్యవస్థను పూర్తిగా స్తంభింపచేసేవరకు వివాద పరిష్కారానికి మంత్రి ఒక అంగుళం కూడా ముందుకు రాలేరని ఇటీవలి లోకో సిబ్బంది సమ్మె విషయంలో కూడా అంతే జరిగినదని జ్యోతిర్మయి బసు అన్నారు రైల్వే సిబ్బంది సమ్మెకు పూనుకోకముందే మంత్రి బోనస్ వ్యవహారాన్ని పరిష్కరించాలని ఆయన కోరారు.

రైల్వే బోర్డుకు అలంకారప్రాయంగా మాత్రమే మంత్రి వ్యవహరించుతున్నారని జ్యోతిర్మయి ఆరోపించారు

మంత్రి మిశ్రా జ్యోతిర్మయి ఆరోపణను ఖండించారు లోకో సిబ్బంది సమ్మె విషయంలో తామే సిబ్బంది ప్రతినిధులతో చర్చలు జరిపిన పరిష్కారాన్ని సాధించామని మంత్రి తెలిపారు

నిరేన్ ఘోష్ ఇరవలు వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ దేశం ఆర్థిక క్లిష్టతలను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో బోనస్ సమస్యపై ప్రత్యక్ష చర్యకు దిగరాదని రైల్వే సిబ్బందికి విజ్ఞప్తిచేశారు

సమ్మెకు పూనుకోరాదని విద్యుచ్ఛక్తి ఇంజనీర్లకు కె.ఎల్.రావు విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

పరిశ్రమల ఉత్పత్తికి విద్యుచ్ఛక్తి అత్యవసరం కనుక విద్యుచ్ఛక్తి ఇంజనీరు సమ్మెకు పూనుకోరాదని కేంద్ర విద్యుచ్ఛక్తి నిధి పారుదలశాఖ మంత్రి శ్రీ కె ఎల్. రావు తిరిగి నేడు విజ్ఞప్తి చేశారు

రాజ్యసభలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా విజ్ఞప్తి చేశారు.

దేశంలో కిష్టపరిస్థితి ఉత్పన్న మవుతున్న దృష్ట్యా ఇంజనీరుకు ఐ ఎ. ఎస్ అధికారులతో సమాన ప్రతిపత్తి ఇవ్వాలన్న విషయంపై సభ్యులు ఎట్టి నిర్ణయాలు తీసుకరాకూడదని ఆయన కోరారు

ఇంజనీర్లకు, శాస్త్రజ్ఞులకు తగినంత గుర్తింపు ఇవ్వాలన్న వాస్తవాన్ని కాదనలేమని, అయితే ఈ విషయంలో ఇదివరకే చాలా జరిగిందని ఆయన చెప్పారు

ప్రకాశానికి ప్రధాని శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పిటిఐ)

ఆంధ్ర పదేశ్ ప్రభుత్వం రేపు ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ప్రకాశం శతజయంతి సమావేశానికి ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ ఒక సందేశాన్ని పంపారు

స్వాతంత్ర్య పోరాటాలుఎప్పుడూ వీరులైన నాయకులను అవిర్భవింపచేస్తాయని ఉన్నతమైన శక్తిసామర్థ్యాలు గల నాయకులు ఒకరిద్దరు దేశపు అన్ని ప్రాంతాలలోను బయలుదేరి స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణంపోశారని వారు తమ త్యాగాలద్వారా పథానికాన్ని ఉజ్జ్వలపరచి కర్తవ్యోన్ముఖులు చేశారని ఆ సందేశంలో ప్రధాని పేర్కొన్నారు.

దక్షిణ భారతపు అగ్రనాయకులలో ప్రకాశం ఒకరని ఆయన ఆంధ్ర పదేశ్ నిర్మాతల్లో కాక నవభారతాన్ని నిర్మించిన వారిలో ఒకరని వీరోచితుడని ఆంధ్ర కేసరికి ప్రధాని శ్రద్ధాంజలి చెప్పారు.

పే కమిషన్ నివేదికపై సిబ్బందితో పునఃచర్చలు

న్యూఢిల్లీ ఆగస్టు 20 [పి టి ఐ]

మూడవ పేకమిషన్, నివేదికపై కేంద్ర ప్రభుత్వం తిరిగి ఉద్యోగుల ప్రతినిధులతో ఈ నెలాఖరులోగా చర్చలు జరుపుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఉద్యోగుల ప్రతినిధులతో తిరిగి చర్చించవలసిన ప్రభుత్వం ఎట్టి నిర్ణయం తీసుకోదని ఆయన చెప్పారు

పే కమిషన్ నివేదికపై సుదీర్ఘంగా జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీచవాన్ పెవిధంగా చెప్పారు

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ అంతకుముందు ఈ చర్చలో పాల్గొంటూ ఈ నివేదిక చూస్తే సమాజంలో సాంఘిక విలువలలో వస్తున్న మార్పును పేకమిషన్ గమనించి వ్యవహరించలేదని స్పష్టమవుతున్నదని ఈ నివేదిక ఐ ఏ ఎస్ అధికారులకు అనుకూలంగా ఉన్నదనీ వాణిజ్య తరగతి ఉద్యోగులకు సైన్యంలోనిసామాన్య సైనికులకు న్యాయంచేయడానికి ప్రయత్నం చేయలేదనీ అన్నారు

అవసరాలు పాతిపదికగా కనీస వేతనాన్ని రూపొందించాలని నిత్యావసర వస్తువుల ధరల పురుగుదలవల్ల పెరిగిన జీవన వ్యయాన్ని బట్టిపెరుగుదల కరువుభత్యాన్ని పెంచాలనీ ఆయన కోరారు

పేకమిషన్‌ను ఏర్పాటు చేసిన నాటినుండి ఈ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని శ్రీ ఆనందన్ కోరారు

పే కమిషన్ సిఫార్సులను కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎన్ కె కృష్ణన్ నిశితంగా విమర్శించారు

కేరళలో ఆహార ఉద్యమంలో భాగంగా తరగతుల బహిష్కరణ

త్రివేంద్రం ఆగస్టు 20 (పి టి ఐ)

కేరళ పాఠశాలవిద్యార్థులు ఆహారోద్యమంలో పాల్గొనడానికి నేడు తరగతులు బహిష్కరించారు

గత మాసంలో విద్యార్థులు ఆహారోద్యమంలో పాల్గొనడంవలనే పాఠశాలలను మూసివేశారు

జాగ్రతకోసం పాఠశాలలు ముందుపోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

కొచ్చిన్‌లో విద్యార్థులు రెండు దుకాణాలలో గోధుమలు స్వాధీనపరచుకొని ప్రజలకు రూపాయికి కిలోబొప్పన విక్రయించారు

6వ తేదీన ప్రైవేట్ విద్యాలయాల సిబ్బంది మూకఉమ్మడి సెలవు

హైదరాబాద్ ఆగస్టు 20

తెలంగాణా ప్రాంత ఎయిడెడ్, ప్రైవేట్ విద్యాలయాల అధ్యాపకేతర సిబ్బంది సంఘం కార్యవర్గం నేడు సమావేశమై సెప్టెంబర్ ఆరవ తేదీన మూకఉమ్మడిగా అధ్యాపకేతర సిబ్బంది సెలవు పెట్టాలని నిర్ణయించింది

అధ్యాపకేతర సిబ్బంది సమస్యల ఎడల ప్రభుత్వం వహిస్తున్న విధానాలకు నిరసనగా ఈ నిర్ణయం గైకొన్నారు సిబ్బంది ముఖ్యమైన కోర్కెలు:- (1) పెన్షన్ సౌకర్యాలు 2) ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఇ.టి అర్హత అలవెన్సు (3) సెలవు గేడులు ఉద్యోగులో సమానం

కోర్టు వివాదాలకు దారితీసిన హౌస్‌సర్జన్ల సమ్మె

బొంబాయి ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

మహారాష్ట్ర హౌస్‌సర్జన్ల సమ్మె దివాలకు ప్రభుత్వంతో కోర్టు కేసుల యుద్ధంగా పరిణమించింది

సమ్మె చేస్తున్న హౌస్ సర్జన్లు వసతి గృహాలకు వేసిన తాళాలను తొలగించాలన బొంబాయి హైకోర్టు ఉత్తర్వు అమలను రేపు మధ్యాహ్నం వరకు నిలుపుదలచేస్తూ బొంబాయి హైకోర్టు నేడు ఒక ఉత్తర్వు జారీ చేసింది

పంటకు ముందే గోధుమ గిట్టుబాటు ధర నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

రబీపంట కాలానికి ముందే గోధుమల గిట్టుబాటు ధర నిర్ణయిస్తామని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు

భోపాల్‌లో పగటిపూట కర్ఫ్యూ తొలగింపు

భోపాల్, ఆగస్టు 20 (పి టి ఐ)

భోపాల్‌లో ప్రశాంత పరిస్థితులు తిరిగి నెలకొంటున్నాయి నేడు పగటిపూట కర్ఫ్యూ తొలగించిన సందర్భంగా పజలు తమ కార్యకలాపాలను మామూలుగా నిర్వహించుకున్నారు అయితే ముందుజాగ్రత్తదృష్ట్యా నేడు సాయంత్రం 6 గంటలనుండి రేపటి ఉదయం 6 గంటలవరకు అధికారులు తిరిగి కర్ఫ్యూ విధించారు

కర్ఫ్యూ అమలులోఉన్న ఇ డోర్ నేడు ప్రశాంతంగానే ఉంది నిన్న రాత్రి మూడు బాలాబోట బాంబులు పేలాయి లాటి జరగకుండా అడ్డుకగిలిన ఒక దుకాణదారుని దౌర్జన్యపరులు కర్రలతో పొడిచి గాయపరచారు అల్లరిమూకలుసిన్న రాత్రి నాడు సానిక దినపత్రికల కార్యాలయాలపై రాళ్లదాడులు జరిపినట్టు తెలియవచ్చింది

నేడు ఇందోర్ ఇండికై విద్యార్థులు పిలుపు ఇచ్చారు

రాష్ట్రంలో పలుచోట్ల అక్రమంగా నిల్వచేసిన ధాన్యం స్వాధీనం

హైదరాబాద్ ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

గత వారంరోజులలో ప్రభుత్వ గూఢచారి విభాగంవారు రాష్ట్రంలోని వివిధ పాంతాలలో దాడులు జరిపి అక్రమంగా నిలువ చేసిన ఆహార ధాన్యాలను, ఎరువులను స్వాధీనం చేసుకొనడమేకాక అందుకు సంబంధించిన ఎనమండుగురిని కూడా అరెస్టు చేశారు

తూర్పుగోదావరిజిల్లా పెద్దపురం తాలూకాలోని మిరాడి గ్రామంలో ఒక ధాన్యం మిలులో అక్రమంగా నిలువచేసిన 2వేల క్వింటాళ్ళ ధాన్యాన్నీ 550క్వింటాళ్ళ బియ్యాన్నీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు

ఖమ్మాబాద్, అదిలాబాద్ నుండి మహారాష్ట్రకు అక్రమరవాణా చేస్తున్న 27 బస్తాల ఆహారధాన్యాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

బొగ్గు పంపిణీకై ప్రత్యేక సంస్థ

ప్రభుత్వం యోచిస్తున్నట్టు మంత్రి టి ఎ పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి టి ఐ)

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మాదిరిగా దేశంలో బొగ్గుప పిణీ కార్యక్రమాల నిర్వహణకై ఒక ప్రత్యేకసంస్థ ఏర్పాటు గురించి ఆలోచిస్తున్నట్టు ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ టి ఎ పాయ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు

నేడు హింద్ మజ్దూర్ సభవారి నిరసనదినం

హైదరాబాదు ఆగస్టు 20

ధరల పెరుగుదల, నిరుద్యోగం పెరుగుదల పట్ల నిరసనగా నేడు అహమ్మదాబాద్‌నుండి ఈ రేగింపుతీసి సులాసుఖార్ గడియారం వద్ద రాత్రి 7గంటలకు బహిరంగసభ జరపడానికి నిర్ణయించినట్టు తెలుపుతూ కార్మికులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక నాయకులు శ్రీయుతులు ఐ దివిశాల్ పిట్టి, ఎ.వి కె. భైతన్యం, పి రామమోహనరావు, నాయిని నర్సింహారెడ్డి తదితరులు సత్యనారాయణ, ఎం మాధవరెడ్డి, ఒక పతికా పకటనలో విజ్ఞప్తి చేశారు.

"పొరుగుదేశాల ఆయుధ సేకరణ పరిణామాలు ఎదుర్కోవడానికి సిద్ధమే"

సలహాసంఘ సమావేశంలో రక్షణ మంత్రి జగజీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 20 [యు ఎన్ ఐ]

పాకిస్తాన్, ఇరాన్ దేశాలు పెద్దఎత్తున ఆయుధాల సేకరించుకోవడంవల్ల ఎదురయ్యే పతికూల పరిణామాలను ఎదుర్కొనడానికై మనదేశం సర్వసన్నద్ధంగా ఉన్నదని రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రకటించారు

దేశ భద్రతకు అవసరమయిన చర్యలన్నింటినీ గైకొన్నామని శత్రువులెదురులను తిప్పికొట్టడానికి వీలుగా ఎప్పటికప్పుడు రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేస్తున్నామని ఆయన నేడిక్కడ ఏర్పాటయిన తన మంత్రివర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల సంప్రదాయ సమావేశంలో అన్నారు

పాకిస్తాన్, ఇరాన్ దేశాలు అత్యంత ఆధునికమయిన మారణాయుధాల సేకరణ పట్ల అందుకుముందు శ్రీయుతులు మధు లిమాయె ఎన్ జి గోరే జోషి అల్వా ఎల్ కె అద్వాని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు

భారత-ఇరాన్ దేశాలమధ్య సంబంధాలు బాగానే ఉన్నాయని వాటిని మరింత దృఢతరం చేయడానికి అవకాశాలున్నాయని శ్రీజగజీవన్‌రామ్ అన్నారు

సెన్సార్ బోర్డు సవరణ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

ఫిలిమ్ సెన్సార్ బోర్డులో పూర్తికాలపు చైర్మన్‌తోపాటు మరో ఐదుగురు పూర్తికాల సభ్యులు ఉండేటట్టు సినిమాటోగ్రఫీచట్టాన్ని సవరించేబిల్లును రాజ్యసభలో నేడు పతిపాదించారు చైర్మన్ ఐదుగురు పూర్తికాల సభ్యులుకాక బోర్డులో మరో అరుగురు గౌరవసభ్యులు ఫిలిమ్ వ్యాపారంలోని వారు ఉంటారు.

మరో ప్రెస్ కమిషన్ ఏర్పాటుకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పిటిఐ)

రెండవ ప్రెస్ కమిషన్‌ను నియమించాలని కోరుతూ అఖిల భారత పతికా సంపాదకుల మహాసభ నేడొక తీర్మానం చేసినది

మాధవరెడ్డి నివేదిక రహస్య పత్రంగా ప్రభుత్వ పరిగణన

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్, ఆగస్టు 20

కడపలో మార్చి 19వ తేదీన పోలీసు కాల్పులలో నలుగురు మరణించిన సంఘటనను గురించి విచారణ జరిపి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె మాధవరెడ్డి సమర్పించిన నివేదికను వెల్లడించకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసినది ఇది అతి రహస్యమైన పత్రాలని ప్రభుత్వం వర్గీకరించింది

ఇట్లా అధికారులు ప్రవర్తించిన తీరును కేంద్ర రిజర్వు పోలీసుల దురుసు పవర్తనను ఈ నివేదికలో తీవ్రంగా విమర్శించినందువల్ల ప్రభుత్వం దీనిని గోప్యంగా ఉంచాలని నిర్ణయించినట్టు అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

పంచాంగం

మంగళవారం ఆగస్టు 21

స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర దక్షిణాయన కృష్ణ అష్టమి రాత్రి గం 2-59 నిం॥ వరకు తదుపరి నవమి క్షయతిథి రాత్రి గం 12-18 నిం॥ వరకు తర్వాత రోహిణి పర్యం మధ్యాహ్నం గం 1-27 నిం॥ నుండి గం 2-59 నిం॥ వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు స్వీకృతులేవన్నకు వ్యాపార సంబంధ వినియములకు శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు గృహములు భూములు కొనుగోలు చేయుటకు ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు స్వీకృతులేవన్నకు బహిరంగ సభలకు శుభము కాదు

ఆంధ్రభూమి

మంగళవారం, 21 ఆగస్టు 1973

ఉభయ నాయకుల సంభాషణల ఆంతర్యం

ఆముధ్య సుసీపడి ఇప్పుడిప్పుడే ఆరోగ్యం కోలుకొంటున్న శ్రీ టి టి కృష్ణమాచారిగారిని పరామర్శించడానికి కేంద్రమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం మొన్న ఆదివారం వెడితే, ఆయనకు అక్కడ శ్రీ కామరాజ్ తారసిల్లారు:- ఉభయులూ ఎలానూ కలుసుకున్నారు గనుక కొంచెంసేపు మాటాడుకొన్నారు:- వెనువెంటనే మద్రాసులోని విలేకరులు సుబ్రహ్మణ్యంగారిని కలుసుకొంటే శ్రీ కామరాజ్‌తో తన సంభాషణలకు ప్రత్యేకమైన ప్రాముఖ్యం ఏదీ లేదని, కేవలం పాత మిత్రుల కుశలోపాధి తప్ప మరొకటి కాదనిచెప్పారు;- శ్రీ కామరాజ్‌కూడా సుబ్రహ్మణ్యంగారితో వంతపాడి తామిద్దరూ యోగక్షేమాలు తెలుసుకొని, సాధారణ విషయాలమీద బాతాఖానీ వేసుకొన్నారు తప్ప, అంతకంటె మరేమీ లేదన్నారు:- పెద్దలు చెప్పారు గనుక మనం నమ్మాలి:- అక్రితం రోజున శ్రీ కామరాజ్, మదురైలో ఉండగా, కేరళ ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రెసిడెంటూ, సెక్రటరీ వెళ్ళి ఆయనను కలుసుకొని సమాలోచనలు జరిపారట:- వారం పదిరోజులక్రితం శ్రీ కామరాజ్ ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారిని కలుసుకొని చాలా సేపు ముచ్చటించారు:- ఆ విషయంగురించి కేరళ ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు తెలుసుకొందామని కామరాజ్‌ను కలుసుకొన్నారు:- అదే సమయంలో మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ఒక ప్రకటనచేస్తూ చీలిపోయిన కాంగ్రెస్ పార్టీలు రెండూ తిరిగి ఏకమయ్యే ప్రసక్తి లేనే లేదని తన అనుయాయులకు గట్టిగా హామీ ఇచ్చారు:- ఆయనకు శ్రీ కామరాజ్ విశ్వాసనీయంగా అలా చెప్పారట:- రెండు వర్గాలూ తిరిగి ఏకమవడం అసంభవమని అందరికీ తెలుసు.- ఆ విషయం శ్రీ పాటిల్‌గారుగానీ, మరొకరుగానీ, అంతగా నొక్కి చెప్పవలసిన అవసరం లేదు - జాతీయ స్థాయిలో రెండు పార్టీల విలీనీకరణ మినహా శ్రీమతి గాంధీ శ్రీ కామరాజ్ గార్లకు మాట్లాడుకొనే అంశాలు సురేపీ ఉండవా ఏమీ తోచక బాతాఖానీ వేసుకొన్నారనడం హాస్యాస్పదం:- ఈ సందర్భంలో తమిళనాడు అగ్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ భక్తవత్సలంగారు మొన్న చేసిన ప్రకటన గమనించతగినది:- అఖిలభారత స్థాయిలో రెండు పార్టీలు ఏకమయే అవకాశం లేదంటూనే మరికొన్ని మాటలన్నారు:- అవకాశం ఎందుకు లేదంటే తమిళనాడులోనివారు మినహా, ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చెందిన తక్కిన రాష్ట్రాల నాయకులందరూ ప్రధాని శ్రీమతి గాంధీగారినీ, ఆమె ప్రభుత్వ విధానాలనూ ఇప్పటికి కూడా కటువుగా విమర్శిస్తున్నారట:- తమిళనాడులోమాత్రం, రెండు పార్టీలు ఏకమైతే ఎంతో బాగుంటుందని ఆ రాష్ట్రంలో చాలా మంది గాఢంగా వాంఛిస్తున్నారట:- కాంగ్రెస్ వారేగాక, ఇతరులుకూడా అలాంటి కోర్కె వెలుబుచ్చుతున్నారట - తమిళనాడులో శ్రీ కామరాజ్ పట్ల అందరికీ అమితమైన గౌరవ విశ్వాసాలున్నాయనీ, పార్టీ విభేదాలతో నిమిత్తం లేకుండా అందరూ ఆయనపట్ల నిండైన ఆదరాభిమానాలు ప్రదర్శిస్తారనీ శ్రీ భక్తవత్సలం స్పష్టంగా ప్రకటించారు:-

ధ్వని పూర్వకమైన ఆయన మాటలనుండి తొంగిచూసే సందేశం గమనించదగినది:- తమిళనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులను ప్రధాని శ్రీమతి గాంధీగారిని, ఎవరైనా సరే విమర్శించడం ఇష్టంలేదు:- కనీసం ఆ రాష్ట్రం మేరకు రెండు కాంగ్రెస్ పార్టీలు విలీనమవడం ఎంతో అవసరం:- ఇంతవరకు పైన వివరించిన పెద్దల సూక్తు లన్నింటిని పస్త్రకాళము చేస్తే తేలేదేమిటి? తెలవెనుక తతంగం ఏదో నడుస్తున్నది - తమిళనాడు మేరకు రెండు పార్టీల లీనీకరణకోసం చొరవతీసుకొంటున్నది శ్రీమతి గాంధీగారా లేక, శ్రీ కామరాజ్‌గారా అనేది వివరాంతరం:- తక్కిన ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులవలెగాక, శ్రీ కామరాజ్ మొదటి నుండి తామరాకుమీది నీటి బొట్టువలె ఉంటూ వచ్చారు - బాహాటంగా శ్రీమతి గాంధీని ఎన్నడూ విమర్శించలేదు:- తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ ఇంచుమించు తుడిచిపెట్టుకు పోయింది గనుక శ్రీ కామరాజ్‌ను ఎలాగైనా తిరిగి పార్టీలోకి రప్పించి, కనీసం ఆ రాష్ట్రం మేరకు రెండు పార్టీలు లీనం కావడం చాలా అవసరమని శ్రీ టి టి కృష్ణమాచారిగారు ప్రధానికి చాలాసార్లు నచ్చచెప్పారు:- అంతర్వాత శ్రీ మోహన కుమారమంగళం కూడా ఆ పద్ధతిలోనే కొంత ప్రయత్నం చేసారు:- వాటన్నింటి ఫలితంగా, ప్రధానిలో క్రమంగా మార్పువచ్చి, కామరాజ్ ప్రాముఖ్యాన్ని గ్రహించారు:- ఐతే లీనీకరణ అనుకొన్నంత సులభంకాదు:- ప్రతిష్టలు ఇంకెన్నో ఇతర వివరాలూ అడ్డువస్తాయి:- కాని తమిళనాడులో కాంగ్రెస్‌కు పునరావావం కల్పించాలంటే కామరాజ్ తోడ్పాటు అవసరం.- ఇలాంటి ఆలోచనలు శ్రీమతి గాంధీగారిని ప్రభావితం చేసున్నాయి - శ్రీ కామరాజ్ కూడా మానసికంగా సుముఖంగా ఉన్నారు:- కడచిన మైన మేరకు, రాజీ కుదుర్చుకొని తమిళనాడులో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి ప్రయత్నించడం అవసరమని అంగీకరించారు:- ప్రస్తుత నెమ్మదిగా, అడుగులు భయంగా వేసుకొంటూ మార్గం అన్వేషిస్తున్నారు:- అంతవరకూ భాగ్యవశాన్నే విధిత మవుతున్నది:- ఐతే, రేపో మాపో, కొత్త పరిణామాలు రావలవు:- కొంత సమయం పడుతుందిగాని, చివరకు తమిళనాడులో రెండు పార్టీలూ ఏకమయ్యే సూచనలే ఎక్కువ కానవస్తున్నాయి.

ఆదాయంపన్నుపై నేడు ఇంటర్వ్యూలు ప్రసారం

హైదరాబాద్ ఆగస్టు 20

ఇన్‌కమ్‌టాక్స్ ప్రచార కార్యక్రమ సందర్భంగా హైదరాబాద్ రేడియో కేంద్రం 'బి' సెషన్ రేపు రెండు ఇంటర్వ్యూలను ప్రసారం చేసుంది

రేపు సాయంత్రం 7-45 గంటలకు ఇన్‌కమ్‌టాక్స్ కాలం ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ శ్రీరామమూర్తి ఇంటర్వ్యూ ప్రసారమవుతుంది అదే రోజు పి ఆర్ టి అబ్దుల్ రౌఫ్‌ఖాన్ ఉర్దూ ఇంటర్వ్యూ నయారంగ్ కార్యక్రమంలో రాత్రి 9-45 గంటలకు ప్రసారం అవుతుంది

ఉత్పత్తి హెచ్చింపులో కార్మికుల సహకార సాధనకు చర్యలు

సారధ్య బృందం ఏర్పాటు

న్యూఢిల్లీ ఆగస్టు 20 (పి టి ఐ)

ఉత్పత్తిని పెంచడానికి కార్మికుల సహకారాన్ని రాబట్టడానికి తీసుకోవలసిన చర్యలను సూచించే నిమిత్తం తొమ్మిది జాతీయ ట్రేడ్ యూనియన సంస్థల నుండి ఒక్కొక్క ప్రతినిధి, జాతీయ ఉత్పత్తి సంస్థ అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కూడుకున్న ఒక సారధ్య బృందాన్ని ఏర్పాటు చేశారు

ఈ బృందం ఆరునెలలలోగా ఈ నివేదికను అందజేయవలసి ఉంటుంది ఇటీవల ఉత్పత్తి హెచ్చింపు కార్మిక సమస్యలు గురించి రాష్ట్రపతి భవన్‌లో జరిగిన గోష్ఠి తీసిన సిఫార్సులను కూలంకషంగా పరిశీలించగలదు

వేతనాలు పెంచాలని ప్రభుత్వ ఎక్స్‌రే టెక్నిషియన్ల అభ్యర్థన

కాకినాడ ఆగస్టు 20 పి.టి.ఐ.

ప్రభుత్వ ఎక్స్‌రే టెక్నిషియన్ల సంఘం ప్రతినిధివర్గం గవర్నర్ సంజీవారెడ్డి వి కె రావు ఆరోగ్య శాఖ కార్యదర్శి బి ఆర్ కె శాస్త్రిని గత వారం కలుసుకొని ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేసే రేడియోగ్రాఫర్లు డార్క్‌రూమ్ అసిస్టెంటు ఎక్స్‌రేఅటెండెంటు వేతనాలు పెంచాలని కోరారు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు

పత్రికలకు ఒక చీఫ్ రేడియోగ్రాఫర్ పోస్టును మంజూరు చేయాలని కూడా ఈ ప్రతినిధివర్గం కోరినది

ఇంతవరకు 1700 మందికి శిక్షలు

ఆర్. టి సి సదాచార కోర్టు కార్యకలాపాలు

హైదరాబాద్ ఆగస్టు 20 (పి టి ఐ)

ఆర్. టి సి వారు సదాచార కోర్టులను ఏర్పాటు చేసినప్పటినుండి పుట్ కోర్టులపై పయాణం చేయడం ఎక్కువ ప్రయాణసుఖంగా ఎక్కడం దిగడం, టికెట్లు తీసుకొనకుండా ప్రయాణించడం సర్వసాధారణ పోవడం మొదలయిన నేరాలకుగాను 1728 మంది ప్రయాణికులను విచారించి శిక్షలు వేయడం జరిగినది

కరీంనగర్ నెహ్రూ యువక కేంద్రం సాంస్కృతికోత్సవాలు

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, ఆగస్టు 20

కరీంనగర్ నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యాన ఆగస్టు 14, 15 తేదీలలో రెండురోజుల సాంస్కృతికోత్సవాలు జరిగాయి ఈ సందర్భంలో అంతర్ కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించారు ఈ పోటీలో జిల్లా కలెక్టర్ శ్రీ వి కె శ్రీనివాసన్ క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు.

యువజన సమన్వయకర్త శ్రీ వి రామారావు వందన సమర్పణ చేశారు.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మళ్ళీ ప్రారంభానికి రంగం సిద్ధం

విజయవాడ, ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో త్యాగాలుచేసినవారందరిని సమీకరించితగిన సమయంవచ్చినపుడు గాంధేయమార్గంలో, శాంతియుత సత్యాగ్రహసిద్ధాంతసేవకుడు పత్యేకరాష్ట్ర ఉద్యమం పునః ప్రారంభం పనకి తీసుకోవడమని శ్రీ ఎన్ జి రంగా నిన్న ఇక్కడ అన్నారు

జాతీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే పేర్పాటువాద కాంగ్రెస్ కార్యాచరణసమితి ఈ సమస్యను తూలంకషంగా చర్చించాలని అయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు

పనులు ఇందుకు సిద్ధంకావాలని కూడా అయన అన్నారు

కాంగ్రెస్‌లోను, ఇతరత్రా కూడా అనేకమంది నాయకులు అసంతృప్తి పడుతున్నారని అయన అన్నారు ప్రజలలో ప్రధానపట్ల విశ్వాసం అదరణ తగ్గిపోయాయని కొందరుసాగిస్తున్న ప్రచారానికి ఇదే ప్రధానకారణమని అయన చెప్పారు

వస్తుత పరిస్థితిలో పనులు ప్రధానికి అండగా నిలవాలని ఇతరత్రా తాను చేసిన విజ్ఞప్తులను విశదీకరిస్తూ అయన పై విధంగా అన్నారు

అధికధరల ప్రజల జీవనాధులను పీల్చివేసున్నాయని పీడిత వ్యతిరేకంగా గట్టి పోరాటాలు సాగించాలని అయన అన్నారు

27న వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

హైదరాబాద్ ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం ఈనెల 27వ తేదీన జరుగుతుంది అఖిలభారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం ఎస్ స్వామినాథన్ స్నాతకోత్సవాన్ని ప్రసంగిస్తారు

కోరమండల్ సిబ్బంది ఆందోళన

విశాఖపట్టణం, ఆగస్టు 20

కోరమండల్ సాధనకై పోరాడుతున్నవారి ఉద్యమంలో భాగంగా కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరీ సిబ్బంది దాదాపు ఎనిమిది వందల మంది నేడు ఫ్యాక్టరీ పరిపాలనా విభాగం కార్యాలయాన్ని ఘేరావ్ చేశారు

కోరమండల్ చట్టం ప్రకారం ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి పారంభించిన తరువాత కార్మికులకు ఐదు సంవత్సరాలు కోరమండల్ చలించనవసరం లేదు. పద్నాలు సంవత్సరాల నుండి మాత్రమే కార్మికులు ఆదాయంగా కోరమండల్ చలించి యుంటుంది కాని ఈ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటు గత మూడు సంవత్సరాలుగా ఆదుంబావు లాభం ఎక్స్ గేషియా కోరమండల్ చెల్లిస్తున్నది

యూనియన్ ప్రతినిధులకు మెమోరాండం సమర్పించాలని నిర్ణయించినట్టు అయన వివరించారు

హోమియోపతి బిల్లులో మార్పులకై అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 20 యు ఎన్ ఐ

పార్లమెంటులో ఇటీవల పరిపాదించిన హోమియోపతి సెంట్రల్ కౌన్సిల్ బిల్లులో తీవ్రమైన మార్పులు అవసరమని హోమియోపతి డిప్లొమా హోల్డర్లు పార్టీవారలకోరారు

హైదరాబాద్ హోమియోపథిక్ సివిలియన్స్ సంస్థ న్యూఢిల్లీ డిప్లొమా హోల్డర్స్ సంస్థ పూనా డిప్లొమా హోల్డర్స్ సంఘం పార్లమెంటు సభ్యులకు తెలిసిన విజ్ఞాపనలో ఇప్పటికయినా ఈ బిల్లులో మార్పులు చేయనిది హోమియోపతి విద్యా ప్రమాణాన్ని హోమియోపతి పాక్టీషనర్ల రిజిస్ట్రేషన్‌ను ఒక పద్ధతిలోనికి తీసుకొనినందువల్ల సార్థకం కాకపోవచ్చని సూచించారు

22, 23 తేదీలలో మారెడుపల్లిలో నీటి సరఫరా తగ్గింపు

సికింద్రాబాద్, ఆగస్టు 20

మారేడుపల్లి రిజర్వాయరు పునర్మాణ పనులు జరుగుతున్న కారణంగా ఈ నెల 22 23 తేదీలలో తూర్పు మారేడుపల్లి పాంతంలో కొంత భాగం మెరకు నీటిసరఫరాను తగ్గిస్తున్నట్టు సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు

గ్రామీణ ప్రాంతాలలో ప్రయోగాత్మక ఆరోగ్య పథకాలు

న్యూఢిల్లీ ఆగస్టు 20 యు ఎన్ ఐ

గ్రామీణ ప్రాంతాలలోని 80 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలలో ప్రయోగాత్మకమైన ఆరోగ్య పథకాలను పవేశపెట్టడానికై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఏ కె కమ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు

విభిన్న పద్ధతులకు చెందిన వైద్యులు నియమకం ద్వారా గ్రామీణ ప్రాంతాలపనులకు ఆరోగ్య, వైద్య సదుపాయాలు కల్పించడానికి వీలును ఏర్పాటుచేయనున్నట్టు అయన వివరించారు

'ప్రభుత్వ పరంగా ధాన్యాల సరఫరా'

కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ విజ్ఞప్తి: అక్రమ నిల్వలస్వాధీనోద్యమం జయప్రదమైనట్టు ప్రకటన

హైదరాబాద్ ఆగస్టు 20 [యు ఎన్ ఐ]

రాష్ట్రంలోని పేదలు ఎరువులనే కాక ఆహార ధాన్యాలను పప్పుధాన్యాలను సరఫరాచేసే బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించాలని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రశాఖ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

ఈ నెల 14వ 15వతేదీలలో ఇక్కడ సమావేశమై ఆ కార్యవర్గం గైకొన్న నిర్ణయాలను నేడు పత్రికలకు అందజేశారు

14 నెలల క్రితంవరకు పెరుగుతూ వస్తున్నవి అక్రమ నిల్వలను తమ పేర్లు కార్యకర్తలు స్వాధీనపరచుకుని కంట్రోల్ ధరలకు విక్రయించారని కార్యవర్గం తెలిపింది 39 242 బస్తాల ఎరువులను వేలలో గాముల వనస్పతి 1700 కిలో గాముల చింతపండు, 4200 కిలో గాముల మంచినూనె 87 టన్నుల పాలపొడిని కూడా స్వాధీన పరచుకుని ఈ కంట్రోల్ ధరలకు అమ్మారు ఆ కార్యక్రమం మిత్రత్రం రాష్ట్రంలోని 108 కేంద్రాలలో సాగింది అవార ధాన్యాలను దొంగిలవాణా చేస్తున్న 24 లారీలను లుటకాయి చినట కూడా కార్యవర్గం తెలిపింది

జీవితావసరవస్తువులను సరసమైన ధరలకు అందింపజేసే 'శక్తి కానీ ఇవ్వ' కానీ ప్రభుత్వానికి లభించదు అక్రమ నిల్వల స్వాధీనోద్యమంపై తలెత్తదని ఆ పత్రికలలో విమర్శించారు

మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కిరుపు పద్నాలదనే అదిస్థిపించినదేనని దానికి ప్రభుత్వ విధానాలే కారణమనీ కమ్యూనిస్టు పార్టీ పేర్కొనింది

నిల్వలపై వేసిన అదనపు పన్ను ఉపసంహరించినప్పటికీ రాష్ట్రంలో సుమారు పదిలక్షలటన్నుల ధాన్యం నిల్వలు అమ్మకానికి కంటాయని అ నిల్వలను ప్రభుత్వం స్వీకరించినచో రాష్ట్ర ప్రజలకు కొరత రాష్ట్రమున కేంద్రసరఫరాదేయవచ్చని కమ్యూనిస్టుపార్టీ పేర్కొన్నది

ఇతర రాష్ట్రాలకు దొంగదాటుగా రవాణా కాకుండా రాష్ట్ర సరిహద్దు పాంతాలలో నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలని కమిటి నిర్ణయించింది

ధరల పెరుగుదల ఆహార కొరతపట్ల నిరసనగా ఈనెల 24వ తేదీన బంద్ జరపాలనే సూచనను కమిటి ఆమోదించింది.

రామానంద తీర్థ సమాధివద్ద 'అంతర్ భారతి' కేంద్రం

హైదరాబాద్ ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

బెగంపేటలోని స్వామి రామానందతీర్థ సమాధివద్ద 'అంతర్ భారతి' కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి రామానందతీర్థ స్మారక సంఘం నిర్ణయం గైకొన్నది

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నారు

జాతీయ సమైక్యత అంశాలకు అనుగుణంగా కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని కూడా సమావేశంలో తీర్మానించారు

ఉస్మానియా మంత్రాలయ, కళాశాలల విశ్వవిద్యాలయాలలో స్వామిజి స్మారక పీఠాన్ని ఏర్పాటు చేయడానికి, హైదరాబాద్ సంస్థానం విముక్తి పోరాట చరిత్ర బయటికి తీయడానికి ఈ సంఘం కృషి చేస్తున్నది

ధరలపెరుగుదలకు నిరసనగా బంద్‌లపై ఐ ఎన్.టి.యు.సి విమర్శ

న్యూఢిల్లీ ఆగస్టు 20 [యు ఎన్ ఐ]

ధరలపెరుగుదలకు నిరసనగా కొన్ని కార్మికసంస్థలు బంద్ చారాలు సమ్మెలకు పిలుపునివ్వడాన్ని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది

ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం జరిపిన రెండురోజుల సమావేశాలు మొన్న ముగుస్తున్న సందర్భంలో ఆమోదించిన ఒక తీర్మానంలో పై విధంగా పేర్కొన్నారు ఇటువంటి ఉద్యమాలు లేవదీయడంద్వారా కార్మిక సంఘాలు ఏముట్టో చేశ పాతిపడక పోవడాయా అంటూ చెల్లుతుని తిరస్కరించాలని పేర్కొన్నారు

పిటిపల కొంత పరిస్థితి అధికమైనదనం వివరించగా పెరగడంతోపాటు ఆహార నిల్వలకు బ్లాక్‌మార్కెట్ వ్యాపారానికి మరింత అవకాశం కలగుతుందనిఅన్నారు

వ్యాపారుల సంఘపు దోపిడి చర్యలను నిర్మూలించడానికి నిరసనసభలను నిర్వహించడం అవసరమని కార్యవర్గం అభిప్రాయపడింది

ఉత్పత్తిని పెంచడం పైన కార్మికవర్గాల దృష్టిని కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు

మృతదేహాలనుండి కనుగ్రుడ్లు తొలగించి, అంధులకు దృష్టిదానం

నగర నేత్రనిధి కమిటి తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 20

ఆస్పత్రులలో మరణించినవారి మృతదేహాలనుండి కనుగుడ్లను తొలగించి అంధులకు కంటిచూపును కలిపించేయడానికి వాటిని వినియోగించాలని కోరుతూ నగరనేత్ర నిధి కమిటి ఒక తీర్మానాన్ని ఆమోదించింది

నిన్న ఉదయం దిల్షాద్ టాకీసులో జరిగిన ఈ సమావేశానికి గవర్నర్ సంపాదారు శ్రీ ఏ కె రావు ముఖ్యఅతిథిగా వచ్చారు

మరణించినవారి కన్నులను దానం చేయడం ద్వారా సమాజానికి జరిగే మేలు గురించి పజలలో పచారంచేయడం అవసరమని లోటరీకిడ్ లయన్స్‌క్లబ్‌వంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమ స్వీకరించాలని ఆయన అన్నారు

కమిటి అధ్యక్షుడు డాక్టర్ పి శివారెడ్డి ప్రసంగిస్తూ భారతదేశంలో 20 లక్షల మంది అంధులున్నారనీ అందులో ముఖ్యంగా మన రాష్ట్రంలో రీ లక్షల మంది అంధులున్నారనీ వారికి చూపు ప్రసాదించడానికి మృతుల కన్నుగుడ్లను దానం చేయడం ఉచితమని అన్నారు

కమిటి కార్యదర్శి శ్రీ బొకారిసి లారీజ కపాడియా కార్యక్రమ నివేదిక సమర్పిస్తూ దేశంలో ప్రప్రథమంగా 1934లో ఈ నేత్ర నిధి ప్రారంభమైందనీ మరణానంతరం నేత్రాలను దానం చేయ సంకల్పించినవారు 18 వందల మంది నేత్రనిధిలో తమ పేరు నమోదు చేయించుకున్నారనీ అన్నారు

సరోజినీదేవి కన్ను ఆస్పత్రిలో అంధులకు చికిత్సా విభాగం నిర్మాణానికి శ్రీ కపాడియా 70 వేల విరాళంగా ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే

ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లలో సమాన హోదాకై డాక్టర్ల అభ్యర్థన

